తూర్పు గోదావరి జిల్లా రాజ పత్రము

లోకల్ అండ్ మున్సిపల్ షీట్

అసాధారణ ప్రచురణ

అధికారము క్రింద ప్రచురణ చేయబడినది

| నెం.43/2021 | సోమవారము | తేదీ:02-08-2021 |
|---|---|---|

# తుని పురపాలక సంఘం

# "మూల ధన విలువ" ఆధారముగా ఆస్తి పన్ను విధించుట

# తుది నోటిఫికేషన్

**(ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘ చట్టం 1965 లోని సెక్షన్ 83 ప్రకారం)**

ఇందుమూలముగా యావన్మంది పురప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రస్తుతం గల ఆస్తిపన్ను విధింపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘ చట్టం 1965 మరియు రాష్ట్ర ప్రభుత్వం వారు తేది: 24.11.2020 న జారీ చేసిన జి.ఓ.యమ్.ఎస్.నెం.198 లోని"ఆస్థిపన్ను విధింపు నియమాలు-2020" ల నను సరించి ఆస్తుల క్రయవిక్రయాలకు రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ డిపార్టుమెంటు వారు నిర్ణయించు భవనములు మరియు వాటి స్థలముల 'మూలధన విలువల' ఆధారంగా తేదీ:01-04-2021 నుండి అమలులోనికి వచ్చునట్లుగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు. అందుపై ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘ చట్టం 1965 లోని సెక్షన్ 81, 85 మరియు 87 ప్రకారం ఆస్తిపన్ను రేటును కౌన్సిలు తీర్మానం నెం:462, ది:22-12-2020 నందు ఆస్తి "మూలధన విలువపై " నివాస, నివాసేతర మరియు ఖాళీ స్థలములకు సంవత్సరమునకు ఈ క్రింది ఉదహరించిన పట్టికలో చూపిన విధముగా నిర్ధారించడమైనది.అట్లు నిర్ణయించిన పన్ను శాతములో సాధారణ పన్ను కాంపానెంట్ నింత్తము 50% పోను మిగిలిన 50% లో వాటర్, డ్రైనేజ్, లైటింగ్ మరియు

కన్జర్వెన్సి కాంపొనెంట్ లకు కేటాయించడమైనది. సదరు రేట్లు సమంజసముగానే ఉన్నవని సి&డి.ఎం.ఎ & ఎ.పి స్టేట్ ప్రోపర్టీ టాక్స్ బోర్డు, గుంటూరు వారు ఆర్.ఓ.సి.నెం.14034/44/2021/K-సెక్షన్, తేదీ:31-05-2021 ద్వారా తెలిపియున్నారు.

| | ఇంటి పన్ను శాతము (సంవత్సరమునకు) | | ఖాళీ స్థలంపై పన్ను శాతం:0.20% (సంవత్సరమునకు ) |
|---|---|---|---|
| | నివాస భవనములపై పన్ను శాతం: 0.15% | నివసేతర భవనములపై పన్ను శాతం: 0.30% | |
| 1. సాధారణ పన్ను శాతం | 0.07500% | 0.1500% | 0.100% |
| 2. నీటి పన్ను శాతం | 0.01125% | 0.0225% | 0.015% |
| 3. డ్రైనేజ్ పన్ను శాతం | 0.02625% | 0.0525% | 0.035% |
| 4. లైటింగ్ పన్ను శాతం | 0.01125% | 0.0225% | 0.015% |
| 5.కన్జర్వెన్సి పన్ను శాతం | 0.02625% | 0.0525% | 0.035% |
| **మొత్తం పన్ను శాతం** | 0.15000% **(0.15%)** | 0.3000% **(0.30%)** | 0.200% **(0.20%)** |

పై విధముగా నిర్ణయిస్తూ అట్టి పన్ను శాతం వర్తింపజేయడం వల్ల వచ్చు పన్ను మొత్తంపై 8% లైబ్రరీసెస్ విధించబడును. అందుపై జి.ఓ.యమ్.ఎస్.నెం.198, తేదీ:24-11-2020 లోని రూలు 6(8) ప్రకారము ది:04-06-2021 తేదీన సాక్షి దినపత్రిక జిల్లా ఎడిషన్ లో ముసాయిదా నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి 30 దినముల గడువులోగా ఏవేని అభ్యంతరములు/సూచనలు/సలహాలు లిఖిత పూర్వకముగా పురపాలక సంఘ కార్యాలయములో దాఖలు పరచవలసినదిగా తుని పట్టణ ప్రజలను కోరడం జరిగియున్నది.

సదరు పై ముసాయిదా నోటిఫికేషన్ పై వచ్చిన అభ్యంతరములు పరిశీలించిన మీదట అందుసహేతుకమైన కారణములు ఏమియు లేనందున వాటిని తిరస్కరించుతూ ప్రభుత్వ ఉత్తర్వులుజి.నెం.ఎస్.యమ్.ఓ.198, తేదీ:24-11-2020 నందలి ఉత్తరులు మేరకు నూతన విధానములో ఆస్థిపన్ను విధింపు ది:01-04-2021 వ తేదీనుండి అమలు పరచుటకు మరియు ముసాయిదా నోటిఫికేషన్ లో ప్రచురించిన విధముగా ఆస్తి మూలధన విలువపై సంవత్సరమునకు నివాస భవనములకు 0.15%, నివాసేతర భవనములకు 0.30% మరియు ఖాళీ స్థలములకు 0.20% ఆస్తిపన్ను విధించుటకు కౌన్సిలు తీర్మానము నెం.677, తేదీ:30-07-నందు ఆమోదించియున్నా 2021రు:కావున సదరు రేట్లు ది .01-04-2021 తేదీ నుండి తుని పురపాలక సంఘము నందు అమలు లోనికి రాబడినవని తెలియజేయడమైనది. ఈ రేట్లు తదుపరి నోటిఫికేషన్ జారీ చేయు వరకు అమలులో ఉండును.

కమిషనర్,
తుని పురపాలక సంఘం.

02/8/2021 02/08/2021 R1 02/8/2021